# చేపల వేటకు వెళ్లి గుండెపోటుతో మత్స్యకారుడు మృతి





**బ్రహ్మంగారిమఠం,జూన్12.అక్షర టైమ్స్:-** బ్రహ్మంగారిమఠం మండల కేంద్ర పాతురు వీధిలో నివాసం ఉన్నటువంటి మత్స్యకారుడు కందుకూరు పెద్దకేశవులు బ్రహ్మంసాగర్(తెలుగు గంగ రిజర్వాయర్) కు బతుకు దెరువు కోసం చేపల వేటకు వెళ్లి గుండెపోటుతో మత్స్యకారుడు మృతివాత పడ్డాడు. వివరాల్లోకెళితే బ్రహ్మం గారి మఠం మండల కేంద్రంలోని పాతూరు వీధికి చెందిన కందుకూరి పెద్ద చెన్నకేశవ(50) శుక్రవారం బ్రహ్మం సాగర్ లోకి చేపల వేటకు వెళ్లి గుండెపోటుతో అక్కడికక్కడే మృతి చెందాడు.విషయం తెలుసుకున్న వారి బంధువులు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా, వైద్యాధికారి పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు ఆయన తెలియజేశారు.మృతుడికి భార్య ముగ్గురు ఆడపిల్లలు, వున్నారు. భార్య కూడా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుంది, కుటుంబ యజమాని మృతి చెందడంతో ఆ కుటుంబానికి దిక్కులేని పరిస్థితి ఏర్పడింది. మృతుడి మరణ విషయం తెలుసుకున్న అధికారులు డి డి కిరణ్ కుమార్ మరియు ఎఫ్ డీ ఓ లు బాలరాజు ఆసుపత్రి కు వచ్చి పెద్ద కేశవులు మృతదేహాన్నికి నివార్లు అర్పించారు. అనంతరం ప్రభుత్వం నుంచి వచ్చే బెనిఫిట్ లు మృతుని కుటుంబానికి వచ్చే విధంగా చేస్తామని వారి కుటుంబ సభ్యులకు తెలిపారు.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
కర్నూలు, నంద్యాల జిల్లా
వైయస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లా

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**వేంపల్లె,జూన్12.అక్షర టైమ్స్:-** స్థానిక పట్టణంలోని 132 కెవి ఎస్ఎస్‌లో నేడు శనివారం నిర్వహించనున్న మెయింటెనెన్స్ పనుల కారణంగా ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు వేంపల్లి ఇన్చార్జి ఏఈ మైకేల్ జాక్సన్ తెలిపారు. ఈ సమయంలో వేంపల్లి టౌన్ మొత్తం, 1వ వార్డు నుండి 13వ వార్డు వరకు, అలాగే చింతరాంపల్లి, రాజీవ్ నగర్ కాలనీ, పరిసర తోటల ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు. మెయింటెనెన్స్ పనులు సజావుగా పూర్తిచేయుటకు ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పనులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరించబడుతుందని ఇన్చార్జి ఏఈ మైకేల్ జాక్సన్ తెలిపారు.

# వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు

ఇదుపులపాయ నుంచి పులివెందులకు తరలిన కార్యకర్తలు



**వేంపల్లె,జూన్12.అక్షర టైమ్స్:-** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన నేపథ్యంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో పులివెందులలో నిర్వహించిన వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమంలో ఇడుపులపాయ గ్రామ వైఎస్సార్ సీపీ యువజన అధ్యక్షుడు పోతిరెడ్డి మహేష్ ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సూపర్ సిక్స్ హామీల అమలులో వైఫల్యం, మేనిఫెస్టోలోని హామీలను విస్మరించడం, ధరల పెరుగుదల, నిరుద్యోగం తదితర ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు కార్యక్రమానికి హాజరైనట్లు పోతిరెడ్డి మహేష్ తెలిపారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు సాయినాథ్, హనుమంతు, రామసుబ్బయ్య, శ్రీరాములు, సంటెన్న తదితరులు పాల్గొన్నారు.

# పోరుమామిళ్ల లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

చేపల వేటకు వెళ్లి గుండెపోటుతో మత్స్యకారుడు మృతి






**బ్రహ్మంగారిమఠం,జూన్12.అక్షర టైమ్స్:-** బ్రహ్మంగారిమఠం మండల కేంద్ర పాతురు వీధిలో నివాసం ఉన్నటువంటి మత్స్యకారుడు కందుకూరు పెద్దకేశవులు బ్రహ్మంసాగర్(తెలుగు గంగ రిజర్వాయర్) కు బతుకు దెరువు కోసం చేపల వేటకు వెళ్లి గుండెపోటుతో మత్స్యకారుడు మృతివాత పడ్డాడు. వివరాల్లోకెళితే బ్రహ్మం గారి మఠం మండల కేంద్రంలోని పాతూరు వీధికి చెందిన కందుకూరి పెద్ద చెన్నకేశవ(50) శుక్రవారం బ్రహ్మం సాగర్ లోకి చేపల వేటకు వెళ్లి గుండెపోటుతో అక్కడికక్కడే మృతి చెందాడు.విషయం తెలుసుకున్న వారి బంధువులు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా, వైద్యాధికారి పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు ఆయన తెలియజేశారు.మృతుడికి భార్య ముగ్గురు ఆడపిల్లలు, వున్నారు. భార్య కూడా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుంది, కుటుంబ యజమాని మృతి చెందడంతో ఆ కుటుంబానికి దిక్కులేని పరిస్థితి ఏర్పడింది. మృతుడి మరణ విషయం తెలుసుకున్న అధికారులు డి డి కిరణ్ కుమార్ మరియు ఎఫ్ డీ ఓ లు బాలరాజు ఆసుపత్రి కు వచ్చి పెద్ద కేశవులు మృతదేహాన్నికి నివార్లు అర్పించారు. అనంతరం ప్రభుత్వం నుంచి వచ్చే బెనిఫిట్ లు మృతుని కుటుంబానికి వచ్చే విధంగా చేస్తామని వారి కుటుంబ సభ్యులకు తెలిపారు.

# సంస్థ విజయానికి డీలర్ల పాత్ర కీలకం

ఏషియన్ పెయింట్స్ రీజనల్ మేనేజర్ అమర్నాథ్ రెడ్డి



**వేంపల్లె, జూన్ 12. అక్షర టైమ్స్:-** కంపెనీలు ఉత్పత్తి చేసే వస్తువులను ప్రజలకు చేరవేయడంలో డీలర్లు కీలక పాత్ర పోషిస్తారని, సంస్థల విజయానికి వారు ప్రధాన కారణమవుతారని ఏషియన్ పెయింట్స్ రీజనల్ మేనేజర్ అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పులివెందుల రోడ్డులోని మౌల్లా సిరమిక్ టైల్స్ అండ్ పెయింట్స్ దుకాణంలో ఏషియన్ పెయింట్స్ నూతన ఉత్పత్తి రాయల్ లగ్జరీ ఎమల్షన్ పెయింట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లే ఏషియన్ పెయింట్స్‌కు నిజమైన బ్రాండ్ అంబాసిడర్లని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా నూతన ఉత్పత్తులను పరిచయం చేస్తూ వినియోగదారులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. రాయల్ లగ్జరీ ఎమల్షన్ అత్యుత్తమ నాణ్యత, ఆకర్షణీయమైన ఫినిషింగ్, ఆధునిక సాంకేతికతతో రూపొందించబడిందని చెప్పారు. అనంతరం మౌల్లా సిరమిక్ టైల్స్ అండ్ పెయింట్స్ యజమాని నజీర్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ పీవీవీ సుబ్రహ్మణ్యం, స్థానిక డీలర్లు, వ్యాపారులు, సంస్థ ప్రతినిధులు, వినియోగదారులు పాల్గొన్నారు.

# బ్లడ్ క్యాన్సర్ బాధిత విద్యార్థికి రూ.60 వేల ఆర్థిక సాయం



**వేంపల్లె,జూన్12.అక్షర టైమ్స్:-** స్థానిక పట్టణంలోని గౌరినగర్ కాలనీకి చెందిన బ్లడ్ క్యాన్సర్ బాధిత విద్యార్థి పసుపులేటి బాలాజీకి వివిధ దాతలు కలిసి రూ.60 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. శుక్రవారం కడపకు చెందిన శ్రీ శక్తి మహిళా మండలి వ్యవస్థాపకురాలు బాల సరస్వతి రూ.27 వేలు, చందమామ సేవా సమితి ప్రతినిధి నాగేంద్ర రూ.5 వేలు, అన్నపూర్ణ సేవా సమితి ప్రతినిధి అమర్‌నాథ్ రెడ్డి రూ.5 వేలు, వేంపల్లె జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 1992-93 విద్యాసంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు రూ.20 వేలు ఆర్థిక సహాయాన్ని బాలాజీ తండ్రి పుల్లయ్యకు అందజేశారు. గౌరినగర్ కాలనీకి చెందిన పుల్లయ్య, మహేశ్వరి దంపతుల కుమారుడు పసుపులేటి బాలాజీ గత కొన్ని నెలలుగా బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన పుల్లయ్య తన కుమారుడి వైద్యం కోసం ఇప్పటికే రూ.10 లక్షలకు పైగా ఖర్చు చేసినట్లు తెలిపారు. డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్న ఆయనకు తదుపరి వైద్య ఖర్చులు భరించడం కష్టసాధ్యంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాలాజీ పూర్తి వైద్యం కోసం మరింత ఆర్థిక సహాయం అవసరమని, దాతలు ముందుకు వచ్చి సహకరించాలని పుల్లయ్య విజ్ఞప్తి చేశారు. బాలాజీ వైద్యం కోసం సహాయం చేయదలిచిన వారు 9440686479 నంబర్‌ను సంప్రదించాలని తల్లిదండ్రులు కోరారు.

# టిడిపి, వైకాపాలు రాష్ట్రానికి రాహు-కేతువులు

రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డా" ఎన్.తులసి రెడ్డి



**వేంపల్లె,జూన్12.అక్షర టైమ్స్:-** రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలైన టిడిపి, వైకాపాలు రాష్ట్రానికి రాహు--కేతువులుగా మారాయని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి విమర్శించారు. శుక్రవారం వేంపల్లెలో నిర్వహించిన మీడియా సమావేశంలో తులసి రెడ్డి మాట్లాడుతూ, వైకాపా ప్రభుత్వం ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిస్తే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అరచేతిలో కైలాసం చూపిస్తున్నదని వ్యాఖ్యానించారు. రెండు ప్రభుత్వాల పాలనలోనూ రాష్ట్రం అప్పుల భారం, ధరల పెరుగుదల, నిరుద్యోగం, రైతు సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటోందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాయలసీమ--ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీలు, కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణం వంటి అంశాలు కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతాయని, రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తులసి రెడ్డి అన్నారు. సూపర్ సిక్స్ హామీల అమలులో ప్రభుత్వం వెనుకబడిందని, ప్రత్యేక హోదా, పోలవరం, కడప స్టీల్ ప్లాంట్ వంటి కీలక అంశాల్లో ఆశించిన పురోగతి కనిపించడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎన్నికల హామీల అమలుపై దృష్టి సారించాలని సూచించారు.ఈ సమావేశంలో కమలాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మీగడ అశోక్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు.

# 15న ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

తహసీల్దార్‌కు ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుల వినతి



**వేంపల్లె,జూన్12.అక్షర టైమ్స్:-** ఈనెల 15న నిర్వహించనున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని కోరుతూ ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు శుక్రవారం వేంపల్లె మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లా, కో-కన్వీనర్ దాదాపీర్ లు మాట్లాడుతూ ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడం ఎన్నికల యంత్రాంగం బాధ్యత అని పేర్కొన్నారు. ఒక వ్యక్తి పేరుపై ఒకటి కంటే ఎక్కువ ఓట్లు ఉన్నట్లయితే ఒక ఓటును మాత్రమే కొనసాగించి మిగిలిన వాటిని తొలగించాలని సూచించారు. అలాగే ఓటరు కార్డులో తల్లిదండ్రులు, భర్త, అత్తమామల పేర్లు, వార్డు లేదా నివాస ప్రాంత మార్పులు వంటి వివరాల సవరణలకే ఎస్ఐఆర్ ప్రక్రియ పరిమితం కావాలని తెలిపారు. అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగించబడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ మండల నాయకులు ఎస్ఎండీ గౌస్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి ని కలిసిన నూతన మున్సిపల్ కమీషనర్ యం.కృష్ణ



**బద్వేల్,జూన్12.అక్షర టైమ్స్:-** బద్వేల్ మున్సిపాలిటీ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎం. కృష్ణ శుక్రవారం ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు స్థానిక అభివృద్ధి అంశాలు, ప్రజా సమస్యలు,మున్సిపాలిటీ పరిధిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు.నూతన బాధ్యతలు చేపట్టిన కమిషనర్ ఎం. కృష్ణ కు డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసి, ప్రజా సేవలో విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# బద్వేల్ నూతన మున్సిపల్ కమీషనర్ గా బాధ్యతలు చేపట్టిన యం.కృష్ణ



**బద్వేల్,జూన్12.అక్షర టైమ్స్:-** బద్వేల్ నూతన మున్సిపల్ కమీషనర్ గా యం.కృష్ణ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేల్ పట్టణ అభివృద్ధికి,ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు మొదలగు అంశాలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు.మున్సిపల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

# దోమల నివారణకు హాస్టల్ల లో పిచికారి





**బద్వేల్,జూన్12.అక్షర టైమ్స్:-** బద్వేలు పట్టణంలోని కోటవీధి పరిధిలో బాలికల హాస్టల్ ఒకటి, రెండు,ఎస్సీ బాలుర హాస్టల్, బీసీ హాస్టల్, కాలేజీ గర్ల్స్ హాస్టల్ ,కాలేజీ బాయ్స్ హాస్టల్ ,నందు దోమల నివారణకై ఎన్ వి బి డి సి పి మలేరియా సబ్ యూనిట్ అధికారి బ్రహ్మాజీ హాస్టల్లో పిచికారి చేయించడం జరిగింది.అనంతరం కోటవీధిలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని చేపట్టారు.దోమలు కుట్టకుండా దోమలు పుట్టకుండా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వ ఉన్న డ్రమ్ములు, తొట్లు వారానికి ఒక గంట సేపు ఆరబెట్ట కోవడం వల్ల లార్వా ఉత్పత్తి కాకుండా నిరోధించవచ్చున్నారు.అలాగే దోమల కుట్టకుండా మనం పాటించవలసిన జాగ్రత్తలు దోమతెరల్లో నిద్రించడం, వేపాకు పొగ వేసుకోవడం వల్ల దోమల కుట్టకుండా కాపాడుకోవచ్చు అన్నారు.అలాగే ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నందువలన బయట పొలంలో పనులు చేసే రైతులు గాని వడదెబ్బ గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలని ఉదయం పది గంటల లోపల సాయంత్రం ఐదు గంటల తర్వాతనే బయట పనులు చేసుకోవాలని వడదెబ్బ తగిలిన తర్వాత ప్రాథమికంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఏ.యన్.యం ఆశాల దగ్గర ఉన్నాయన్నారు.హెల్త్ అసిస్టెంట్ శ్రీ రామయ్య మాట్లాడుతూ ప్రతి సోమవారం వెక్టార్ కంట్రోల్ ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే యాప్ లను ఏఎన్ఎమ్స్ అప్లోడ్ చేయాలని తెలియజేశారు.హెల్త్ అసిస్టెంట్ జనార్ధన రావు మాట్లాడుతూ ప్రతిరోజు ఇంటింటా లార్వా సర్వేలు ఫీవర్ సర్వేలు చేపడుతున్నామని ఎక్కడ కూడా డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా,బోధకాలు మెదడువాపు వ్యాధులకు సంబంధించి ఎటువంటి కేసులు నమోదు కావడం లేదన్నారు. హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ జూన్ నెల ఒకటి నుండి 30వ తేదీ వరకు మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు జరుగుతున్నందున పరిశుభ్రతగా ఉంచుకోవాలని ఎవరికైనా జ్వరాలు వస్తే ప్రభుత్వ ఆస్పత్రికి పోయి రక్త పరీక్షలు వైద్యం చేయించుకోవాలని అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటవీధి గర్ల్స్ హాస్టల్ వార్డెన్స్ లక్ష్మీదేవి, సంపూర్ణమ్మ, ఏఎన్ఎంస్ స్వాతి, ఆశ అనిత,హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నాలుగు మోటర్ సైకిల్లు స్వాధీనం



**మహానంది,జూన్12.అక్షర టైమ్స్:-** 4 మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకొని నలుగురు ముద్దాయిలను అరెస్టు చేసినట్లు మహానంది ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి శుక్రవారం పేర్కొన్నారు. ఈనెల 9వ తేదీన మహానంది దేవస్థానం వెనుక భాగాన నిలిపి ఉంచిన పల్సర్ మరియు హెచ్ ఎఫ్ డీలక్స్ మోటార్ సైకిళ్ళు చోరీకి గురి అయినట్లు ఎస్ఐ తెలిపారు. వీటితోపాటు నంద్యాల 3 టౌన్ పరిధిలో ఒక మోటార్ సైకిల్ ఆళ్లగడ్డ పరిసర ప్రాంతంలో ఒక మోటార్ సైకిల్ చోరీకి గురికాగా ఈ నాలుగింటిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. పాల్తి గోపి నాయక్/ ఎంఎస్ నగర్ నంద్యాల, మీనుగ రాజు ఎన్జీవో కాలనీ నంద్యాల షరీఫ్ నగర్, దొడ్డగాళ్ల ప్రకాష్ చిన్న మల్కాపురం డోన్( ప్రస్తుతం గోస్పాడు మండలం యాలూరు నివాసం), షేక్ షాబీర్ హుస్సేన్ నాగుల కట్ట దేవ నగర్, నంద్యాల కు చెందిన నలుగురు ముద్దాయిలను నంద్యాల గిద్దలూరు రహదారిలోని నంది పల్లె మెట్ట వద్ద అరెస్టు చేసి వారి నుండి 4 మోటర్ సైకిల్ ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు. వీటి విలువ దాదాపు 2, 70 వేల రూపాయలు ఉంటుందన్నారు. ముద్దాయిలు మద్యానికి బానిసయి మోటార్ సైకిల్ చోరీలకు పాల్పడినట్లు ఎస్సై రామ్మోహన్ రెడ్డి తెలిపారు. నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ శెరాన్ మరియు ఎస్డిపిఓ కుమారి మంద జావలి ఆల్ఫోనిస్, ముద్దాయిల అరెస్టుకు సంబంధించి సిబ్బందిని అభినందించారని మహానంది ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల రూరల్ సీఐ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెన్నుపోటుకు రెండేళ్ల నిరసన - భారీర్యాలీ

**కదం తొక్కిన వైసీపీ శ్రేణులు**

**కూటమి ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజం మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి**

**డా"వైఎస్సార్ విగ్రహాన్ని మళ్లీ ప్రతిష్ఠిస్తాం శిల్పా రవిరెడ్డి సవాల్**

**రాష్ట్రంలో అవినీతి, అరాచకాలు, దౌర్జన్యాలు పేట్రేగిపోతున్నాయని, ప్రజలకు అండగా.. వైసీపీ**






**నంద్యాల,జూన్12.అక్షర టైమ్స్:-** నంద్యాలలో కూటమి ప్రభుత్వ వైఖరిపై వైఎస్సార్సీపీ పోరుబాట పట్టింది. చంద్రబాబు నాయుడి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలను, రైతులను, యువతను వంచించి రెండేళ్లు పూర్తయిందంటూ వైఎస్సార్సీపీ శ్రేణులు భారీ నిరసన ర్యాలీ చేపట్టాయి. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు, మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి పిలుపు మేరకు నంద్యాల జిల్లా కేంద్రంలో "వెన్నుపోటుకు రెండేళ్లు" పేరిట ఈ నిరసన కార్యక్రమం మిన్నంటింది. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి కార్యాలయం నుండి శ్రీనివాస సెంటర్ వరకు వేలాది మంది కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. శ్రీనివాస సెంటర్ వద్ద దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ మోసాలకు నిరసనగా నాయకులు ఎడ్లబండ్లు ఎక్కి, గాడిదలపై పచ్చ గుడ్డలు కప్పి వినూత్న రీతిలో తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ భారీ నిరసన కార్యక్రమంలో మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, సీఈసీ సభ్యులు పీపీ నాగిరెడ్డి, సాయినాథ్ రెడ్డి, రామలింగారెడ్డి, శ్రీశైలం నియోజకవర్గ పరిశీలకుడు పీపీ మధుసూధన్ రెడ్డి, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రత్నబాబు చౌదరి, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి శశికళారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్లు పురుషోత్తం రెడ్డి, విజయశేఖర్ రెడ్డి, మహేశ్వరరెడ్డి, ఎంపీపీలు శెట్టి ప్రభాకర్, ఆర్థర్ సైమన్, వైసీపీ నంద్యాల, గోస్పాడు మండలాల అధ్యక్షులు బసవేశ్వరరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, వైసీపీ నాయకులు ప్రహల్లాదరెడ్డి, రామసుబ్బారెడ్డి, రాష్ట్ర ఎస్టీ సెల్ సెక్రెటరీ శంకర్ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు, నంద్యాల నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్ లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వ తీరుపై మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు నిప్పులు చెరిగారు.అధికారంలోకి వస్తే ఆడబిడ్డ నిధి కింద 1500 రూపాయలు, నిరుద్యోగ భృతి కింద 3000 రూపాయలు, తల్లికి వందన కింద 15 వేలు ఇస్తామని చెప్పి ఇప్పుడు లబ్ధిదారులను కుదించి ప్రజలను వంచించారని మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతులకు మద్దతు ధర ఇచ్చి పంటలు కొనుగోలు చేస్తే.. నేడు కూటమి ప్రభుత్వంలో రైతులకు యూరియా, సాగునీరు అందక రోడెక్కి నిరసనలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. 'అన్నదాత సుఖీభవ' కింద 20 వేలు ఇస్తామని చెప్పి మోసం చేశారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచారని.. అభివృద్ధిని గాలికి వదిలేసి ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతికి తెరలేపారని విమర్శించారు. డీఎస్సీ స్పోర్ట్స్ కోటా అవినీతిపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. డా. వైఎస్సార్ విగ్రహాన్ని మళ్లీ ప్రతిష్ఠిస్తాం: శిల్పా రవిరెడ్డి సవాల్,నంద్యాల శ్రీనివాస సెంటర్లో డా. వైఎస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేయడంపై శిల్పా రవిరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి విధ్వంసాలు కూటమి ప్రభుత్వంలోనే జరగడం శోచనీయమన్నారు. "విగ్రహ విధ్వంసం జరిగిన చోటే.. నంద్యాల ప్రజల సాక్షిగా డా. వైఎస్సార్ కాంస్య విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించి తీరుతా. ఎవరైనా అడ్డుకుంటే ఊరుకునేది లేదు. ప్రభుత్వం బాధ్యత తీసుకోకపోతే నా సొంత ఖర్చులతోనే విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి సవాల్ చేశారు. అధికార బలంతో వైఎస్సార్ కళ్యాణ మండపం, శిల్పా సహకార్ సూపర్ మార్కెట్ దుకాణాలను లాక్కున్నారని,శిల్పా సేవా కార్యక్రమాలను అడ్డుకోవాలని చూస్తే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. జర్నలిస్టులకు ఇస్తామన్న 5 సెంట్ల ఇళ్ల స్థలాల హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో వైఎస్సార్సీపీ మళ్లీ అధికారం చేపట్టడం ఖాయమని, కార్యకర్తలు ధైర్యంగా ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్సీలు ఇసాక్ బాష, కల్పలతా రెడ్డి కూటమి ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చలేదని, ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయన చేశారని, ప్రధానంగా రైతులు, యువత, మహిళలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ఆరోపించారు. రాష్ట్రంలో అవినీతి, అరాచకాలు, దౌర్జన్యాలు పేట్రేగిపోతున్నాయని, ప్రజలకు వైసీపీ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు వైసీపీ భలోపేతాలనికి అహర్నిషలు పనిచేయాలని రాన్ను రోజుల్లో వైసీపీ అధికారం చేపట్టడం జరుగుతుందని భరోసానిచ్చారు. రెండేళ్ల పాలనలో కూటమి ప్రజలకు చేసిన వెన్నుపోటును విస్తృతంగా ప్రచారం చేయాలని కూటమి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని పిలుపునిచ్చారు.

# బీజేపీలోభారీగా చేరికలు



**ఎం.ఆదినారాయణ నేతృత్వంలో బిజెపిలో 200 కుటుంబాలు చేరిక**



**ఆదోని,జూన్12.అక్షర టైమ్స్:-** ఆదోని నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ రోజురోజుకు మరింత బలోపేతం అవుతోందని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పి.వి. పార్థసారధి తెలిపారు. స్థానిక ఎల్.బి. స్ట్రీట్లో ప్రముఖ నాయకుడు ఎం. ఆదినారాయణ ఆధ్వర్యంలో సుమారు 200 కుటుంబాలు తో ఎమ్మెల్యే డా. పార్థసారధి సమక్షంలో బీజేపీలో చేరారు.పార్టీలో చేరిన సభ్యులకు ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీ తరపున సగర్వంగా ఆహ్వానం పలికారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా దూసుకుపోతోందన్నారు. ప్రజా సంక్షేమం, పారదర్శక పాలన, అభివృద్ధి కార్యక్రమాలతో బీజేపీపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతోందని పేర్కొన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజయవంతమైన పాలనకు 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, అలాగే నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్లో రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా విజయోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ప్రజలు స్వచ్ఛందంగా బీజేపీలో చేరుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆదోని అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమని, నియోజకవర్గ ప్రగతికి నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎం. ఆదినారాయణ మాట్లాడుతూ, ఎమ్మెల్యే డా. పార్థసారధి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలకు ఆకర్షితులై తాము బీజేపీలో చేరినట్లు తెలిపారు.రాబోయే రోజుల్లో ఆదోనిలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు విట్టా రమేష్, కునిగిరి నీలకంఠ, ఉపేంద్ర కుమార్, నాగరాజు గౌడ్, భీమా, నాగార్జున, ఉషా రాజ్, సురేష్, రాజు, రసాలే గోవిందు, జాఫర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం: మండిపడిన మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి




**ఆదోని వీధిల్లో ప్రజా గర్జన ప్రభుత్వానికి హెచ్చరికగా భారీ ర్యాలీ**






**ఆదోని,జూన్12.అక్షర టైమ్స్:-** కూటమి ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ ఆదోని నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్నప్పటికీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైంది.ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేసి మోసం చేసిందని నిరసిస్తూ ఆదోని నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు వై. సాయి ప్రసాద్ రెడ్డి పిలుపు మేరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించడమైనది. ఈ ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో గొప్పగా ప్రచారం చేసిన సూపర్ సిక్స్ హామీలు ఇప్పటికీ అమలు కాకపోవడం, మహిళలు, రైతులు, యువత, నిరుద్యోగులు, విద్యార్థులు, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర నిరాశకు గురయ్యేలా ప్రభుత్వం వ్యవహరించిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేయడం, సంక్షేమ పథకాలను నిర్లక్ష్యం చేయడం, అభివృద్ధి పనులను పక్కన పెట్టడం, రాష్ట్రవ్యాప్తంగా అనేక రంగాల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొల్పడం కూటమి ప్రభుత్వ అసమర్థ పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణలో వైఫల్యం, పెరుగుతున్న ప్రజా సమస్యలు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో నిర్లక్ష్యం, రైతులకు సరైన మద్దతు లేకపోవడం, మహిళలకు ప్రకటించిన పథకాల అమలులో జాప్యం వంటి అనేక అంశాలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నదని ఆయన తెలిపారు. ప్రజల ఆకాంక్షలను విస్మరించి పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని, ఎన్నికల హామీలను వెంటనే అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఈ ర్యాలీ ద్వారా ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేయడమైనది. ప్రజలకి ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలి", "సూపర్ సిక్స్ హామీలను వెంటనే నెరవేర్చాలి, "ప్రజా వ్యతిరేక విధానాలను నిలిపివేయాలి " అంటూ నినాదాలు చేస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ప్రజల కోసం వారి హక్కుల కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మధుసూదన్,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రకాంత్ రెడ్డి, దేవా, మాజీ కౌన్సిలర్ నాగరాజు, వెంకటేశ్వర్ రెడ్డి, పరిగెల్ నారాయణ, డి సుర్వరాజ్, కాంట్రాక్ట్ బసవరాజ్, వన్నూరు వలి తదితరులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులు, దళిత ముస్లింలకు ఎస్సీ హోదా కల్పించాలి

**ఏపీ దళిత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి యల్లయ్య**

**ఎస్సీ హోదా పై బాలకృష్ణన్ కమిషన్‌కు సమగ్ర వినతిపత్రం సమర్పించినట్లు వెల్లడి**



**ప్రొద్దుటూరు,జూన్12.అక్షర టైమ్స్:-** దళిత క్రైస్తవులు మరియు దళిత ముస్లింలకు షెడ్యూల్డ్ కుల (ఎస్సీ) హోదాను విస్తరించాలని కోరుతూ ఈనెల 8వ తేదీన జస్టిస్ కె.జి. బాలకృష్ణన్ కమిషన్‌కు ఆంధ్రప్రదేశ్ దళిత సమాఖ్య సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించినట్లు ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి యల్లయ్య, వ్యవస్థాపకులు కొమ్ముపాలెం శ్రీనివాస్, రాష్ట్ర సలహాదారు దుర్గం సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ, దళిత క్రైస్తవులు మరియు దళిత ముస్లింలు మతమార్పిడి అనంతరం కూడా తమ కుల మూలాల కారణంగా సామాజిక, ఆర్థిక, విద్యా పరమైన వివక్షను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కులపరమైన అన్యాయాలు, అస్పృశ్యత ప్రభావాలు, సామాజిక బహిష్కరణలు కేవలం మతం మారినంత మాత్రాన అంతరించిపోవని దేశవ్యాప్తంగా జరిగిన అనేక అధ్యయనాలు, కమిషన్ నివేదికలు స్పష్టం చేశాయని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వం, గౌరవప్రద జీవితం, మత స్వేచ్ఛ హక్కులను కల్పిస్తుందని, అయితే 1950 నాటి రాజ్యాంగ (షెడ్యూల్డ్ కులాలు) ఉత్తర్వులోని పేరా--3 కారణంగా దళిత క్రైస్తవులు, దళిత ముస్లింలు ఇప్పటికీ రాజ్యాంగ పరిరక్షణలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే కుల నేపథ్యం కలిగిన వ్యక్తుల్లో హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకు చెందిన వారికి ఎస్సీ హోదా వర్తిస్తుండగా, క్రైస్తవులు మరియు ముస్లింలకు మాత్రమే నిరాకరించడం రాజ్యాంగంలోని సమానత్వ సూత్రాలకు విరుద్ధమని పేర్కొన్నారు. మతం మారినంత మాత్రాన సామాజిక వాస్తవాలు మారిపోవని పార్లమెంట్ ఇప్పటికే గుర్తించిందని, అందుకే సిక్కు మరియు బౌద్ధ దళితులకు ఎస్సీ హోదా విస్తరించబడిందని గుర్తు చేశారు. జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిషన్ సైతం మతాన్ని ఎస్సీ గుర్తింపుకు ప్రమాణంగా పరిగణించకూడదని స్పష్టంగా సిఫారసు చేసిందని, సచార్ కమిటీతో పాటు అనేక సామాజిక అధ్యయనాలు దళిత క్రైస్తవులు, దళిత ముస్లింల వెనుకబాటుతనాన్ని నమోదు చేశాయని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ 2009, 2019, 2023 సంవత్సరాల్లో దళిత క్రైస్తవులు మరియు దళిత ముస్లింలకు ఎస్సీ హోదా కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు ఆమోదించిందని గుర్తు చేశారు. ఇది కేవలం ఒక వర్గం డిమాండ్ మాత్రమే కాదని, సామాజిక న్యాయం మరియు రాజ్యాంగ విలువలకు సంబంధించిన అంశమని తెలిపారు. బాలకృష్ణన్ కమిషన్ దేశ సామాజిక వాస్తవాలను పరిగణనలోకి తీసుకుని చారిత్రాత్మక సిఫారసు చేయాలని వారు కోరారు. 1950 నాటి రాజ్యాంగ (షెడ్యూల్డ్ కులాలు) ఉత్తర్వులోని మతపరమైన పరిమితిని తొలగించి, దళిత క్రైస్తవులు మరియు దళిత ముస్లింలకు ఎస్సీ హోదాతో పాటు రిజర్వేషన్లు, విద్యా అవకాశాలు, సంక్షేమ పథకాలు మరియు అన్ని రాజ్యాంగ పరిరక్షణలను విస్తరించాలని డిమాండ్ చేశారు. చారిత్రాత్మక అన్యాయానికి ముగింపు పలికి, రాజ్యాంగం హామీ ఇచ్చిన సమానత్వాన్ని ఆచరణలోకి తీసుకురావాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని నాయకులు పేర్కొన్నారు. మతం కారణంగా హక్కులను నిరాకరించే పరిస్థితికి ముగింపు పలకాలని, సామాజిక న్యాయ స్ఫూర్తికి అనుగుణంగా తక్షణ చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.

# కౌతాళం టిడిపి నాయకుల ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్యక్రమం





**కౌతాళం,జూన్12.అక్షర టైమ్స్:-** మండల కేంద్రమైన కౌతాళంలో డ్రైనేజీ పారిశుద్ధ్య సమస్యలు కౌతాళం సొసైటీ చైర్మన్ వెంకటపతి రాజు దృష్టికి తీసుకువచ్చిన వెంటనే నేడు ఉదయం వెళ్లి 1వ వార్డులో ఉన్న డ్రైనేజీ సమస్యను పారిశుద్ధ కార్మికులకు తెలియజేసి స్వయంగా దగ్గరుండి డ్రైనేజీ సమస్యలను పరిష్కరించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం డ్రైనేజీ సమస్య రాకుండా ఉంచుకోవడం ఇది కేవలం నాయకుల,అధికారుల మరియు పారిశుద్ధ్య కార్మికుల బాధ్యత మాత్రమే కాదని ఇది గ్రామ ప్రజల బాధ్యత అని తెలిపారు. ప్లాస్టిక్, గాజు మరియు చెత్త వంటి పదార్థాలను డ్రైనేజీ కాలువలో వేయడం వల్లనే ఇలాంటి సమస్యలు తలెత్తుతాయని ఇలాంటి పదార్థాలను ఊరి చివరన డంప్ యార్డ్ లో వేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కురువ వీరేష్,కౌతాళం టౌన్ ప్రెసిడెంట్ డాక్టర్ రాజా నందు, తెలుగు యువత నాయకులు గొట్టయ్య,లింగేష్, రేవన్న మరియు పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయం నందు యోగ డే







**కౌతాళం,జూన్12.అక్షర టైమ్స్:-** శ్రీ లక్ష్మీ నరసింహ ఈరన్న స్వామి వార్ల దేవస్థానం,ఉరుకుంద నందు యోగ డే జూన్ 21న రాష్ట్ర ప్రభుత్వము నిర్వహించ తలపెట్టిన కామన్ యోగ ప్రోటోకాల్ మన యోగా గురువులైన శ్రీ కె నరేష్,శ్రీ కె నరేంద్ర మరియు శ్రీమతి లక్ష్మి వార్ల ద్వారా యోగాసనాలు, ప్రాణాయామము, మరియు ధ్యానము మొదలైన కార్యక్రమములను దేవస్థానం డిప్యూటీ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి శ్రీమతి కే.వాణి వారి ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో అర్చకులు మరియు సిబ్బంది భక్తులు పాల్గొనడమైనది.

# జన సునామీ తలపించిన కోసిగి

**చంద్రబాబు అబద్దపు మాటలు ఇక చెల్లవు**

**దగ పడ్డ యువత మరియు మహిళా లోకం**

**డిఎస్సీలో అక్రమ నియామకాల్లో ప్రధాన పాత్ర చిన్నబాబుదే**

**దాదాపు 7వేల మందితో నిరసన ర్యాలీ**

**ప్రజల ఆశీస్సులు ఉన్నంత కాలం ఎమ్మెల్యేగా గెలుస్తూనే ఉంటా**

**వెన్నుపోటుకు రెండేళ్లు అనే నియోజకవర్గస్థాయి నిరసన కార్యక్రమం**

**కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి**



**కౌతాళం,జూన్12.అక్షర టైమ్స్:-** చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వపు రెండేళ్ల పాలనలో సూపర్ సిక్స్ మరియు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రజలను వెన్నుపోటు పొడిచి,నట్టేట ముంచారని ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి మండిపడ్డారు. వైఎస్సార్సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు వెన్నుపోటుకు రెండేళ్లు నిరసన కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి హాజరైనారు.దాదాపు 7వేల మందితో నిరసన ర్యాలీ చేపట్టడంతో కోసిగి జన సునామీని తలపించింది.అనంతరం డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మార్వోని కలిసిన తోవి టిడిపి నాయకులు



**కౌతాళం,జూన్12.అక్షర టైమ్స్:-** కౌతాళం ఎమ్మార్వోగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రజనీకాంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన తోవి టిడిపి నాయకులు సోమప్ప,గణేష్ కౌతాళం డిప్యూటీ తాసిల్దార్ గా ఉన్న రజనీకాంత్ రెడ్డికి పదోన్నతి పొంది తాసిల్దార్ గా ప్రభుత్వం నియమించడం జరిగింది.అందువలన శుక్రవారం రోజున రజనీకాంత్ రెడ్డిని కౌతాళం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువ పూల మాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన తోవి టీడీపీ నాయకులు ఈ కార్యక్రమంలో తోవి టిడిపి నాయకులు సోమప్ప, గణేష్,విజయ్ తదితరులు ఉన్నారు.

# బొటని విభాగంలో స్వర్ణ పతకం సాధించిన రాటుకొండ నాగరాణి




**రాయచోటి,జూన్12.అక్షర టైమ్స్:- ప్రతినిధి :** అన్నమయ్య జిల్లా, చిన్నమండెం మండలం పడమటికోన గ్రామానికి చెందిన రాటుకొండ నాగరాణి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ నిర్వహించిన 68వ స్నాతకోత్సవంలో ఎంఎస్సీ బొటనీ విభాగంలో విశిష్ట ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఈ స్నాతకోత్సవ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ టాటా నర్సింగ్ రావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు, విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ చేతుల మీదుగా నాగరాణి స్వర్ణ పతకాన్ని అందుకున్నారు. రాటుకొండ సిద్దమ్మ కూతురు నాగరాణి సాధించిన ఈ ఘనత పట్ల గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.